Regd. No. H. NL. 18.    10 పేజీలు 75 పైసలు    30-9-1983 శుక్రవారం

హై-ఫ్యాషన్ సూటింగ్స్, షర్టింగ్స్ మా రేజి స్పెషల్ డిజైన్లు
VIMAL
విమల్ క్లాత్ హౌస్
కావలి - నెల్లూరు-1.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 64    సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి    సంచిక 39

రాజేశ్వరి స్టీల్స్
హోల్ సేల్ & రిటైల్ వ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
పొదలకూరు రోడ్ - నెల్లూరు
నెల్లూరు - 524 003
ఫోన్: Off 3732-3717
మావద్ద బార్ స్టీల్స్, ఆంగ్లర్లు, ఛానల్స్, సిమెంటు హోల్ సేల్‌గా తగినధరకు లభించును.
వెంటనే సంప్రదించండి.

# అవినీతి మంత్రులకు అన్నగారి రక్ష!

అవినీతి రూపుమాపి, స్వచ్ఛమైన పరిపాలనలో నిత్యజన సంక్షేమాన్ని కాంక్షించే రామరాజ్యాన్ని స్థాపిస్తానని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ

హైదరాబాదు లేఖ

ప్రభుత్వం కేవలం తొమ్మిది నెలల పాలనలోనే అవినీతి కంభకోణాల ఊబిలో కూరుకుపోయి ఉన్నది. ఇటీవల జరిగిన ఉభయసభల బడ్జెట్ సమావేశాలు ఆపార్టీ చేసిన అవినీతి ఆరోపణలకు కారణంగా ప్రభుత్వం తనను తాను రక్షించుకోలేకుండా ఇరుకునపడిపోయింది. కాగా కాంగ్రెసేతర ప్రతిపక్షాలు మద్దతుతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై విరుచుకుపడకుండా ప్రతిపక్షాలుగా హితవు చెప్పేరీతిలో వ్యవహరించారు.

తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వాల పరిపాలన అడుగుజాడల్లోనే నడుస్తున్నదని నేడు సర్వత్రా ఒక విమర్శ వినిపిస్తున్నది. అయితే అనతి కాలములోనే, అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి.

## ముగ్గురు మంత్రులపై నిర్దిష్టమైన ఆరోపణలున్నా ముఖ్యమంత్రి ఉలకడు పలకడు!

రామారావు అనేకసార్లు ఆవేశపూరితంగా మహోపన్యాసాలు చేశారు. గత కాంగ్రెస్ నాయకుల మహాకాలంలో ఎదిరించలేకపోయిన పత్రికను స్థాపించి ఆదర్శ ప్రభుత్వాన్ని ప్రజల ప్రయోజనాలకోసం ఆశించిన ఎప్పుడంటే అప్పుడు పత్రికద్వారా తప్పుదారి పట్టించడమే తనపనిగా పెట్టుకొన్న ఒక పత్రికాధిపతి కాంగ్రెస్ నాయకులపై అభూతకల్పనలను ఎన్నికలముందు ప్రచారంచేశాడు. అనాటి ప్రభుత్వంలోని లోటుపాట్లను భూతద్దంలో చూపించాడు. దాని నాధారంచేసుకొని శ్రీ ఎన్. టి. రామారావు కాంగ్రెసు నాయకులను తిట్టిన

—కొరవ 6 పేజీలో

## ఢిల్లీకోటలో పాగా వేయాలని!

ఇంత గెలవకుండానే రచ్చ గెలవదానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. ప్రయత్నాలు చేస్తున్నారు. అక్టోబర్ 5, 6 తేదీలలో శ్రీనగర్‌లో తలపెట్టిన ప్రతిపక్షనాయకుల సమావేశం అనిశ్చిత స్థితిలో పడింది. ఆసమావేశానికి జాతీయ

— కొరవ 6 పేజీలో

## యాడుండాడు గాంధి?

—పులుగుండ్ల రామకృష్ణయ్య

"పేదోడి కోసం పెదిమకు చేటంట"
పిడికెడు కూటికి పురినెడు పీడికి
ఎంత కామాటకం? ఎందరు తలమాసులు
పెద్దదేనుకు నూరుమందాలా-దేనంతా మడవలా?

తెలియక అడగతాలే
ఎమ్. కాన్వోళ్ళు పాలకులు
యూనియన్ లీడర్లా?
ఎలక్షన్ లెందుకు
కొండనత్తొవ్వి ఎలుకను పట్టనా?
పెత్తనగోళ్ళు ఇళ్ళుబళ్ళు బంగారంగానా?
అడగామంటె యాడుండాడో గాంధితాత!

దేశం కుక్కలు చింపిన విస్తరాయె
మానికిమానికి ఉప్పులోకప్పాయె
మతంపేరట మానవత్వం బలైపాయె
వరదలు కల్లంగళ్ళు పేదోళ్లకు తెగుళ్ళాయె
అడగదామంటె యాడుండాడో గాంధితాత!

మేడిపండోళ్ళు కలమానుతైనారు
సమర్థులు సాకేటుగావుండారు
ఉమ్మడివట్లు పట్టుండారు
దున్నకుండాచల్లి కొయ్యకుండా పండిస్తారా?

అయ్యో! అంటవటుంటె
కదానికి పోనా? వద్దా?
అడగదామంటె
యాడుండాడో గాంధితాత!

(అక్టోబరు 2 గాంధీ జయంతికి సంస్మరణ)

ప్రభుత్వం పనితీరుకు అద్దంపట్టాయని చెప్పవచ్చు. ప్రతిపక్షాలు ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ (ఐ) చేసిన దాడులనుంచి కాపాడుకోడానికి తెలుగుదేశంపార్టీ సభలో అనేకసార్లు ఆత్మరక్షణ ప్రయత్నాలకి పాల్పడింది.

ఉభయసభల సమావేశాల్లో కాంగ్రెస్ (ఐ) పార్టీ తెలుగుదేశం ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు చేయడంపై దృష్టి కేంద్రీకరించింది. కాంగ్రెస్ (ఐ) వల్లకాలైనవారు మాత్రం కేవలం తొమ్మిది నెలల కాలంలోనే కాంగ్రెస్ (ఐ) కంటే యమస్పీడుగా అన్ని అవలక్షణాలను తెలుగుదేశం పార్టీ ప్రదర్శిస్తున్నదని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పక్షపాత బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం అవినీతికి సంబంధించి కొల్లలుగా ఆరోపణలు వచ్చాయి. నిర్దిష్టమైన ఆరోపణలు వస్తే మంత్రులైనా, ఉన్నతాధికారులైనా, ఎవరైనాసరే వారిని ప్రజల ముందుకీడ్చి విచారణ జరిపించి నిజమని తేలితే శిక్షిస్తానని అధికారంలోకి



# త్యాగమూర్తులుగా నిలిచిపోయిన వీరవనితలు ముసలమ్మ, మాంచాల

డాక్టర్ జె. వి. సుబ్బరాయుడు
(జవహర్ భారతి - కావలి)

(పోయినవారం కొరవ)

పాతికేళ్ల వయస్సు. పెద్ద కుంకుమ బొట్టు. చేతుల నిండా గాజులు. మెళ్లో కాసులపేరు. తెల్లటి దేహం. ముఖంలో చిరునవ్వు. ఆ చిరునవ్వులో మిళితమైన గాంభీర్యం. ఆ ఇల్లాలు ఎవరో కాదు. కల్లమంచి రామలింగారెడ్డిగారి ముద్దుల అమ్మ, ఆమె పేరు ముసలమ్మగా పిలిచారు ఆమె ముత్తైదువమ్మ.

"అత్తమ్మ కొంగు నవ్వహముట్టి కొని తా
చిరుగుతుంటును నిర్ధకరణివాం
తనవారు పెరవారలను భేదమేలేదు
హృదయమున్న నాయమ్మ తెత్తుతెన్న
ముపేళ కలిసిన వెంనవ్వేరేరావి
చిరుమంది పదవెంత యువకులున్న
తన ముద్దుమోము చూడినదాలు
హృదయరా
వం తెల్ల నవుతె పారిపోవు
నహహా! మూడుపైగల భక్తి. ఆత్మ
విభుని
మీద మక్కువ: మరదులమీదిచూర్మి
ప్రజలమీది వాత్సల్యంబు. బ్రహ్మకైన
జూవశక్యమే నేకొక్క సుదతియందు"

అంతటి అనురాగవతి. పతివ్రత ముసలమ్మ.

ఆకాశానికి రంధ్రం పడినట్లుగా ఎడతెరిపిలేకుండా రాత్రింబగళ్ళు కురిసిన వర్షానికి ఆ ఊరి చెరువు నిండి పొంగిపొర్లుతూ ఊరిని పడి మింగడానికి సిద్ధమైంది. గ్రామ ప్రజలు చెదిరిపోయారు. వేయిదేవుళ్ళను మొక్కారు. పోలేరమ్మకు పొంగళ్ళుపెట్టారు, రాక్షసిలాగా చుట్టుముట్టి మా గ్రామాన్ని పొట్టన

—కొరవ 10వ పేజీలో




## 'చీరకట్టి సింగారించి'

అన్నగారు ప్రతిదినం దేవీ ఉపాసన సాగించడంకోసం అచ్చం అమ్మగారిలా అలంకరించుకొంటున్నారన్న అంతఃపుర రహస్యం ఆనోటా ఆనోటా పాకి, ఆంధ్ర దేశం నలుమూలలా దావానలంలా వ్యాపించిపోయింది. ఎంత కాకా ప్రాంతాల నేతలంతే తలకు పోసుకుని, నా ఆన

సణుగుడు

కాటుక పెంకు కళ్లు, కంటికి కాటుకగా తీర్చిదిద్ది చెంపదేతులను వింతవింత కొంతులునే బంగారు గాజులు, మెడకొంగగ్గయ్యేయంగా పెరిగిపోయే నవరత్నాల చంద్రహారంతో, నడుముకు వడ్డాణంతో, ముక్కున పుడకతో, ఒయ్యారాలొలకబోస్తూ, కుదురుగా కంచి పట్టుచీర కుచ్చిళ్ళు లోపి. శ్రీనాథుడు వర్ణించినట్టు 'మకర ధ్వజానికొంప మొకరెంపకమహింప' చీర గట్టిన ఆ లలనామణివి ఆ ముగ్ధమోహన మనోహర రూపలావణ్యము, ఆ వలపుల మిఠారివి, ఆ కులుకుల వయారివి, ఆవన్నెల చినవక్రము ఆ సెన్నెల నెరజాణము కన్నులార చూచి మైమరచే మహాభాగ్యం మనకు లేదుగదా అని మనస్సు పరిపరివిధాలపోతూంది.

ఐతే ఇంతకూ ఈ ముచ్చటైన ముత్తరాలి ముస్తాబంతా ఎందుకు. ఈ హొయలొలకబోసే ఒవరారి నాగను పోయగాలెందుకు ఈ చీర సింగారింపులెందుకు, ఈ కరకర బంధనాలెందుకు, ఈ ఆందాల 'అరవకుతు' ఆహారాలెందుకు. ఎందుకీ తతంగమంతా.... అంటె, అది అన్నగారికో అవుకు మీరిపోతున్న అంధ విశ్వాసాలకు. అంతూ పొంతూ లేకుండా పెరిగిపోతున్న మూఢ నమ్మకాలకు. వెర్రితలలు వేసి చిత్రశైత్తమున్న రాజ పాలకప్తాలకు చిరు కానుకట! ఆవేషం అలంకరించుకొని, ప్రతి నిత్యం నిష్ఠగా నియమంగా దేవీ పూజచేస్తే దోషాలన్నీ తీరిపోయి. పీడ పీకలన్నీ పారిపోయి. అపజయాలన్నీ పారిపోయి. అనుమానాలన్నీ అయిపోతుంటా పోగలవని ఏ దైవం తెలిపిన మంత్రగాడో. కూటికోసం కోటి విద్యలు చేర్పే తంత్రగాడో చెప్పిన మాటకు అన్నగారు తగుదునమ్మా అంటూ అమ్మగారిలా తయారై, అంటాలి 'వర్తకాలా'ను మన మనోఫలంలో వర్తింప చేస్తున్నారు.

అన్నగారు ఉత్త పట్టపూ కామంగారే అయితే, వాతోసం చేసినా మాకు ముఖ్యులుగా సేవించేది కానీ ఇవ్వడు శ్రీవారు సాక్షాత్తూ సార్వభౌములవారి దివ్యమంగళ వారం జర్పి అఖిలాంధ్ర ప్రజ పీకాన్ని తరింపచేస్తున్నారు గనుక.

—కొరవ 10వ పేజీలో

# మళ్ళీ వ్యవసాయ క్షేత్రాలు?

## ఒకసారి మూడుకోట్లు బూడిదలో పోసింది చాలకనా

జిల్లాలో సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాలను పునరుద్ధరించబోతున్నారా? అందుకు మళ్ళీ, కొన్ని లక్షలో, కోట్లో తగలెయ్యబోతున్నారా?

తొమ్మిది సంవత్సరాల క్రిందట, శ్రీ వి. అర్జునరావు జిల్లా కలెక్టరుగా వున్న రోజుల్లో, జిల్లాలో ఈ సహకార సమష్టి వ్యవసాయ క్షేత్రాలనే ప్రయోగం ప్రారంభించారు.

1974లో అర్జునరావుగారు ప్రారంభించిన ఈ క్షేత్రాలు 10798 ...

### జిల్లావార్తలు

— కొరవ 9 వ పేజీలో

# తిక్కవరం 'వాతాపి గణపతిం భజే'

### దిక్కులేని దేవళ్లు

— కొరవ 9 వ పేజీలో

# బాడుగలు విపరీతం— ఇళ్లుమాత్రం దొరకడంలేదు!

### ఇదీ సింహపురి

— కొరవ 9 వ పేజీలో

# ఒక్కపూటయినా అన్నం పెట్టిన పాపాన పోలేదు!

### బడి భోజనం

— కొరవ 10వ పేజీలో

AVAILABLE AT OFF SEASON PRICES

ALLWYN REFRIGERATORS WITH HITACHI Compressors (Japan)

7 YEARS WARRANTY

TABLE TOP FREE

REDDY & REDDY TRUNK ROAD, NELLORE. Phone 3666

# కావ్యాలలో స్త్రీ (2వ పేజీ తరువాయి)

[illegible]

## సణుగుడు

(2వ పేజీ తరువాయి)

[illegible]

## పంచాంగం

### మహాలయ అమావాస్య

6-10-83 తేది గురువారం మహాలయ అమావాస్య.

### ఆశ్వయుజమాసము

అక్టోబరు 7 తేది నుంచి నవంబరు 4 తేది వరకు ఆశ్వయుజమాసము.

### హస్తకార్తె

అక్టోబరు 11 తేది పగలు 1.38 గంటల వరకు హస్తకార్తె ప్రవేశము.

### అక్టోబరు తిథులు

1 శనివారం నవమి ఉ. 6-59 గం. వ. దశమి తె 4-51 గం. వ.
2 ఆది ఏకాదశి రా 2-16 గం. వ.
3 సోమ ద్వాదశి రా. 11-50 గం. వ
4 మంగళ త్రయోదశి రా 9-20 గం. వ
5 బుధ చతుర్దశి రా. 7-05 గం. వ.
6 గురు అమావాస్య సా. 5-02 గం. వ
7 శుక్ర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి పగలు 3-14 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు


## In the Court of the Principal Dist. Munsif of Tirupati

E. P. No. 277 of 1980 O. S. No. 364 of 1973

P. Chengamma —D. H

Nanga Venga Reddy —J. D.

### AUCTION NOTICE

The below Mentioned properties of the J. Dr's will be auction in the court from 11 a. m. onwards on 2-10-1983 and the intending bidders can participate:

### SCHEDULE

Chittoor District Pakala, Sub-District, Chandragiri Taluk, K. Vaddepalli Village, Lands.

| S. No. | Classification | Extent | Hectors | D. H. Value | Amin Value |
|---|---|---|---|---|---|
| 1. 318/1 | Dry | A.C. 0-34 out of AC. 0-68 | 0-138 | Rs: 340-00 | Rs. 3400-00 |
| 2. 304/2 | ,, | A C. 0-12 out of AC. 0-18 | 0-049 | .. 120-00 | .. 1200-00 |
| 3. 466 | .. | A.C. 1-13 out of AC.40-65 | 0-458 | .. 1130-00 | .. 11300-00 |
| 4. 330/1 | Wet | A.C. 0-03 out of AC. 0-66 | 0-012 | .. 300-00 | .. 600-00 |
| 5. 312/4 | .. | A.C. 0-20 | 0-081 | .. 200-00 | .. 4000-00 |
| 6. 330/5 | .. | A.C. 0-30 | 0-121 | ., 300-00 | .. 6000-00 |
| 7. 285/1 | .. | A.C. 2-38 out of AC. 2-50 | 0-958 | ., 23800-00 | ., 2380-00 |
| 8. 330/8 | .. | A.C. 0-13 | 0-053 | .. 130-00 | . 2600-00 |
| 9. 330/12 | .. | A.C. 0-06 | 0-025 | ., 60-00 | ., 1200-00 |
| 10. 331/7 | ,, | A.C. 1-46 | 0-591 | .. 1460-00 | .. 29200-00 |
| 11. 331/6 | ,, | A.C. 0-05 out of AC. 0-36 | 0-020 | .. 50-00 | .. 1000-00 |

E. C. No. 205 of 1982 E. C. From 1-1-1968 to 1-5-1983

All E C. Transactions belongs to J. D. by way of partition and also Sale deed

—K. S. SRIDHAR B. Sc., B. L.,
Advocate for D. H


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, Thipprajuvari Street, Nellore. (A. P.)